# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 345 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 2-2-2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి

- 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్
- పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి
- వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుంది
- బడ్జెట్‌పై ప్రధాని మోడీ విశ్లేషణ

న్యూఢిల్లీ,(నీలగిరి ఎక్స్ ప్రెస్) : నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి ఆధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి అని, 140 కోట్ల ప్రజల

-మిగతా 2 లో



రైతుల కోసం మరో కొత్త పథకం

# రూ.50,65,345 కోట్లతో కేంద్ర బడ్జెట్

## దేశమంటే మట్టి కాదోయ్..దేశమంటే మనుషులోయ్

- గురజాడ మాటలతో బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతరామన్
- వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ
- చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ
- సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు
- 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత
- వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహమిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక

-మిగతా 2 లో



## ఇదో దివాళాకోరు బడ్జెట్

- బుల్లెట్ గాయానికి బ్యాండేజీ వేసినట్లుంది
- బడ్జెట్‌పై ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ, బుల్లెట్ గాయాలకు బ్యాండ్- ఎయిడ్ చికిత్స లాంటిదని బడ్జెట్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల గాంధీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటివేళ దేశ ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఒక నమూనా మార్పు అవసరం ఉంది. కానీ,

-మిగతా 2 లో



## బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

- ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకే ప్రాధాన్యం
- మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్డీయే భాగస్వామ్య రాష్ట్రాలకే దక్కాయన్నారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉన్నప్పటికీ ఆమేరకు కూడా నిధులు కేటాయించలేదని అసహనం వ్యక్తం చేశారు. 'రాష్ట్రం నుంచి పన్నులు రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయి. గతంలో కంటే 12 శాతం మేర పెరిగినా రాజకీయ కారణాలతో తెలంగాణపై చిన్నచూపు చూశారు. భాజపాకు 8 మంది

-మిగతా 2 లో

## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర

# అన్యాయం



- మొత్తంగా గుండుసున్నా చుట్టిన కేంద్రం
- ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట
- పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సీఎం రేవంత్

హైదరాబాద్,(నీలగిరి ఎక్స్ ప్రెస్) : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బ్జడెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు.

-మిగతా 2 లో




## తెలంగాణకు గాడిద గుడ్డు కేటాయింపు

- బీహార్‌కేమో ఎన్నికల బొనాంజానా
- నిర్మలా సీతారామన్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్

హైదరాబాద్, తెలుగు కోడలైనా కాని.. నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో తెలంగాణపై ప్రేమ చూపలేదని టీపీసీస చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణకు నిర్మలా సీతారామన్ గాడిదగుడ్డు కేటాయించారన్నారు.

-మిగతా 2 లో



## ఆప్‌ను ఈ ఎన్నికల్లో ఊడ్చి పారేయండి

- బీజెపీకి అవకాశం ఇస్తే అందలం ఎక్కిస్తాం
- ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు

న్యూఢిల్లీ, దేశ రాజధాని నగరం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ వ్యతిరేక వేవ్ నడుస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీ ప్రజలు ఆ పార్టీని చీపురుతో ఊడ్చేసి తరుముతారని జోస్యంచెప్పారు. శనివారం ఆయన ముస్తాఫాబాద్‌లో

-మిగతా 2 లో

## బీజేపీతో సీఎం రేవంత్

# చీకటి ఒప్పందం

- బడ్జెట్‌లో అన్యాయం జరిగినా నిలదీయలేరు
- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జాతీయ పార్టీలు
- బడ్జెట్ కేటాయింపులపై ఘాటుగా స్పందించిన కేటీఆర్



హైదరాబాద్,(నీలగిరి ఎక్స్ ప్రెస్) : జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో మరోసారి రుజువైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి

-మిగతా 2 లో



## దండకారణ్యంలో మరోమారు కాల్పులు

- ఎన్‌కౌంటర్‌లో 8 మంది మావోల హతం

రాయపూర్,(నీలగిరి ఎక్స్ ప్రెస్) : ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ జిల్లా గంగలూర్ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 8 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో పశ్చిమ బస్తర్ డివిజన్ మావోయిస్టులు

-మిగతా 2 లో

# రూ. 50,65,345 కోట్లతో కేంద్ర బడ్జెట్

(మొదటి తరువాయి)

బడ్జెట్2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది. లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబ డులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్ లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బ్జడెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్‌ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్‌ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024-25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025-26కు అంచనా 6.3-6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్‌కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు. మేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్షరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు కేటాయింపులు ఇలావున్నాయి. రక్షణ రూ. 4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు,హోం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు,ఆరోగ్య రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు, ఐటి, టెలికం రూ. 95,298 కోట్లు, విద్యుత్ రూ. 81,174 కోట్లు, వాణిజ్య, పరిశ్రమలు రూ. 65,553 కోట్లు, సామాజిక సంక్షేమం రూ. 60,052కోట్లు, వైజ్ఞానికి విభాగాలకు రూ. 55,679 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఆదాయపన్ను నుంచి 22 శాతం, కేంద్ర ఎక్సైజ్ నుంచి 5 శాతం, జిఎస్టి, ఇతర పన్నుల నుంచి 18 శాతం, కార్పొరేషన్ పన్ను ద్వారా 17 శాతం కస్టమ్స్ ద్వారా... 4 శాతం, అప్పులతో కాని క్యాపిటల్ రిసిప్ట్స్ ద్వారా 1 శాతం, పన్నేతర ఆదాయం 9 శాతం, అప్పులు, ఇతర మార్గాల ద్వారా 24 శాతం ఆదాయం సమకూరుతుందని వివరించారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

(మొదటి తరువాయి)

అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బ్జడెట్లో పెద్దపీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు. గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు. రీజినల్ రింగ్‌రోడ్డుకు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది. ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ నిధులు వస్తాయి. ఇవి దేశంలోని ప్రతీ రాష్ట్రానికి కేంద్రం నుంచి అందేవే. కొత్తగా తెలంగాణకంటూ కేంద్రం బడ్జెట్‌లో చేసిన మేలు ఏం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. తెలంగాణకు దక్కింది గుండు సున్నా అని సిఎం రేవంత్ అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరుగుతోంది. రాష్ట్ర కేంద్ర బ్జడెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బ్జడెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ÷నాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షించారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.


## బిజెపితో సీఎం రేవంత్ చీకటి ఒప్పందం

(మొదటి తరువాయి)

పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండో ఏడాది తెలంగాణకు చిల్లి గవ్వ కూడా తీసుకురాలేకపోయిన బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమైన బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ హక్కులను, జాతి ప్రయోజనాలను కాపాడగలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాట ఈ రోజు మరోసారి గుర్తుకు వస్తుందన్నారు. లోక్ సభలో తెలంగాణ పార్టీ అయినా బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 30 సార్లు ఢిల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి ఢీల్లీకి మూటలు మోసేందుకేనని ఈ రోజు తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తూన్న బడే భాయ్- చోటే భాయ్ అనుబంధంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందన్నారు. తెలంగాణ నుంచి మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచినా.. వారితో కూడా రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే అన్నారు. కేవలం ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునే పని తప్ప.. ఏనాడూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించిన పాపాన పోలేదన్నారు. కేంద్ర బ్జడెట్‌కు తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కేటీఆర్ మండిపడ్డారు.

## ఆప్‌ను ఈ ఎన్నికల్లో ఊడ్చి పారేయండి

(మొదటి తరువాయి)



జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పుడు ఆ పార్టీ పాలన నుంచి దిల్లీని విముక్తి చేయాల్సిన సమయం వచ్చింది. మద్యం మాఫియా నుంచి విముక్తి చేయాల్సిన సమయం ఆసన్నమైంది. నిజాయితీ లేని వ్యక్తుల్ని తరిమికొట్టాల్సిన సమయమిది. ఈసారి మోదీకి ఒక ఛాన్స్ ఇవ్వండి. ఈ ఐదేళ్లలో ప్రపంచంలోనే ఉత్తమ రాజధాని నగరంగా దిల్లీని తీర్చిదిద్దుతాం‘ అన్నారు. ‘ఆప్ పదేళ్లుగా అధికారంలో ఉంది. దిల్లీలో 3జీ (మోసపూరిత ప్రభుత్వం, చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించే ప్రభుత్వం, అవినీతి ప్రభుత్వం) నడుస్తోంది. యమునా నదిలో నీటిని హరియాణా ప్రభుత్వం విషతుల్యం చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. కేజ్రీవాల్ జీ.. హరియాణా ప్రభుత్వం విషం కలపలేదు.. మీరే కాలుష్యాన్ని వ్యాప్తి చేసి యమునను విషపూరితం చేశారు. ఆ నదిని శుభ్రం చేస్తామని, ఛట్ పూజను ఘనంగా నిర్వహిస్తామని, యమునా నదిలో స్నానం చేస్తానని గతంలో చెప్పారు. కానీ, నేటికీ అలా జరగలేదు. దిల్లీ ప్రజల డబ్బుతో రూ.కోట్ల విలువ చేసే ఇల్లు నిర్మించుకోవడమే కాదు.. రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారు. దిల్లీని డంపింగ్ యార్డులా మార్చేశారు. వర్షాలు వస్తే.. దిల్లీ ఓ మురికినీటి సరస్సుగా మారుతోంది. దీంతో వ్యాధులు ప్రబలుతున్నాయి అని దుయ్యబట్టారు.

## దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి

(మొదటి తరువాయి)

ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని అన్నారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు. ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడంపై మాట్లాడుతూ, ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటి జనతా జనార్ధన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. సహజంగా బడ్జెట్ అన్నప్పుడు ఖజానా నింపేందుకు దృష్టి సారిస్తారని, ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్, జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు. సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఇందులో తీసుకున్నామని అన్నారు. న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. షిప్ బిల్డింగ్‌కు ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్బర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ట ఉపాధి లభిస్తుందని చెప్పారు. పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని, 50 టూరిస్టు స్టేషన్లలో హోటళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో హోటళ్లను తీసుకురావడం వల్ల టూరిజం సెక్టార్‌కు మంచి ఊపందుకుంటుదని చెప్పారు. ఉపాధికి కూడా గణనీయంగా అవకాశాలుంటాయని మోడీ తెలిపారు.

## ఇదో దివాళాకోరు బడ్జెట్

(మొదటి తరువాయి)

ఈ విషయంలో కేందప్రభుత్వం వద్ద ఆలోచనలు కరవయ్యాయి. ఈ బడ్జెట్ బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ చికిత్స లాంటిది‘ అంటూ రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. ఎన్డీయే కూటమి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌పై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈసారి కూడా పేదలు, సామాన్యులకు ఎందులోనూ ఊపశమనం కల్పించలేదన్నాయి. తమ కూటమి అధికారంలో ఉన్నందున బిహార్‌పై అధికంగా వరాలు కురిపించిందని విమర్శించాయి. ఇది కేవలం రాష్ట్రంలో ఎన్నికల సమయం సమీపిస్తున్నందున కేంద్రంలోని భాజపా పన్నుతున్న కుట్రేనంటూ ఆరోపించాయి. మరోవైపు, ఈ బ్జడెట్‌పై ప్రధాని మోదీ సహా భాజపా నేతలంతా ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇది సామాన్యుల బడ్జెట్ అంటూ ఆర్థిక మంత్రి నిర్మలమ్మను కొనియాడారు. పార్లమెంట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బ్జడెట్-2025 పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ విమర్శిస్తూ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు.

## తెలంగాణకు గాడిద గుడ్డు కేటాయింపు

(మొదటి తరువాయి)

తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కేవలం బీహార్‌ఎన్నికల కోసమేనంటూ.. అందుకే బీహార్ నజరాణాలు ప్రకటించారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతుందని.. రాజకీయంగా తెలంగాణను దెబ్బతీయాలని చూస్తుందని తెలిపారు. 50.65 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్రం తెలంగాణ ఒక్క పైసా కూడా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. త్వరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడం తో అక్కడ రాజకీయ లబ్ది కోసమే బీజేపీ కేంద్ర బ్జడెట్ ను ఉపయోగించుకుందని... దేశం మొత్తం ప్రజల నుంచి వసూలు చేసే బ్జడెట్ లో అందరికి సమానంగా ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తుందన్నారు. తెలంగాణ నుంచి 40 వేల కోట్ల రూపాయిలు జీఎస్టీ కేంద్రానికి కడుతున్నామని.. కాని తెలంగాణకు బ్జడెట్ లో నిధులను ఎందుకు కేటాయించలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండటంతో వివక్ష చూపడం అన్యాయన్నారు. నిర్మలమ్మ తన ప్రసంగంలో గురజాడ అప్పారావు గారి దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్న పదాలను వాడారు.. మరి తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కారా.. అని నిర్మలమ్మను సూటిగా ప్రశ్నించారు

## బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

(మొదటి తరువాయి)

ఎంపీలను ఇచ్చినా తెలంగాణ ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. బిహార్, దిల్లీ, ఏపీ, గుజరాత్ లకు ప్రాధాన్యత ఇవ్వడం కక్ష సాధింపు కాదా? సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలుమార్లు ప్రధాని మోదీ సహా కేంద్ర మంత్రులను కలిసి సహాయం కోసం అభ్యర్థించారు. మెట్రో రెండో దశ ప్రాజెక్టు విస్తరణకు కేంద్రం వాటాగా రూ.17,212 కోట్లు కేటాయించాలని కోరినా రూపాయి కూడా ఇవ్వలేదు. ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోన్న హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలకు సీఎస్ఎంపీ కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా బ్జడెట్‌లో కేటాయింపులు చేయకుండా అన్యాయం చేశారు‘ అని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## దండకారణ్యంలో మరోమారు కాల్పులు

(మొదటి తరువాయి)

నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో.. డీఆర్జీ, సీఆర్పీఎఫ్, కోబ్రా యూనిట్, ఎస్‌టీఎఫ్ బలగాలు యాంటీ నక్సలైట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలను చూసిన మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో సిబ్బంది ఎదురుకాల్పులు జరిపి మావోయిస్టులను హతమార్చారు. ఉదయం 8.30 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. అడవుల్లో మావోయిస్టుల కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనాస్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

## తెలుగు పంచాంగం 2 /2/2025,ఆదివారం

**సమయ సమాచారం:**
సూర్యోదయం: ఉదయం 6:47
సూర్యాస్తమయం: సాయంత్రం 6:11
**తిథి:**
శుక్ల పక్ష చతుర్థి
ప్రారంభం: ఫిబ్రవరి 2 సాయంత్రం 3:25
ముగింపు: ఫిబ్రవరి 3 రాత్రి 6:10
**నక్షత్రం:**
జ్యేష్ఠా (ముగింపు)
ప్రారంభం: ఫిబ్రవరి 1 మధ్యాహ్నం 2:50
ముగింపు: ఫిబ్రవరి 2 సాయంత్రం 5:25
మూల
ప్రారంభం: ఫిబ్రవరి 2 సాయంత్రం 5:25
ముగింపు: ఫిబ్రవరి 3 రాత్రి 8:00
**శుభ సమయాలు:**
అమృతకాలం: రాత్రి 6:45 నుండి 8:25 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 నుండి 12:44 వరకు
**అశుభ సమయాలు:**
రాహుకాలం: సాయంత్రం 4:28 నుండి 5:50 వరకు
యమగండం: మధ్యాహ్నం 12:19 నుండి 1:42 వరకు
**దుర్ముహూర్తం:**
ఉదయం 4:35 నుండి 5:18 వరకు
సాయంత్రం 4:03 నుండి 4:45 వరకు
వర్జ్యం: ఉదయం 6:00 నుండి 7:40 వరకు
**పండితుల సూచన:**
ఆదివారం రోజున సూర్యనారాయణ స్వామిని పూజించడం విశేష శ్రేయస్సును కలిగిస్తుంది. సూర్యారాధన ద్వారా ఆరోగ్యం, సంపద, మరియు సంతోషం లభిస్తాయి.

# తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి..

**-వనపర్తి జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ కోఆర్డినేటర్ యుగంధర్**




**వనపర్తి, ఫిబ్రవరి 1(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
పెద్దమందడి మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బలిజపల్లిని జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ కోఆర్డినేటర్ యుగంధర్, ప్లానింగ్ కోఆర్డినేటర్ శేఖర్ మరియు క్వాలిటీ కోఆర్డినేటర్ మహానంది సందర్శించారు.
పదవ తరగతి విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పలుసూచనలు చేశారు. విద్యార్థులందరూ సమయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని , ప్రత్యేక తరగతులకు కచ్చితంగా హాజరు కావాలని, ఉపాధ్యాయుల సూచనలను పాటించాలని, ప్రణాళిక బద్ధంగా చదివి మంచి ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు మంజులత గారు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యంగంపల్లిలో ధ్వజ స్థంభ ప్రతిష్ట మహోత్సవం



**కల్వకుర్తి, ఫిబ్రవరి 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి నవగ్రహ మరియు లక్ష్మీ నరసింహ దేవాలయం ధ్వజ ప్రతిష్ట మహోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్ తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలకు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా సాగునీరు అందజేస్తామన్నారు. దేవాలయ నిర్వాహకులు ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంజీవ్ యాదవ్, ఆనంద్ కుమార్, కాయితి విజయ కుమార్ రెడ్డి, సతీష్, భూపతి రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాహనదారులు ఖచ్చితంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి



**కల్వకుర్తి, ఫిబ్రవరి 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: కల్వకుర్తి పట్టణంలో హైదరాబాదు, అచ్చంపేట, శ్రీశైలం రూట్లలో వెళ్ళే బస్సులు మహబూబ్ నగర్ X రోడ్ లో బాదమ్స్ ఫ్యామిలీ రెస్టారెంట్ హెూటల్ దగ్గర ఆగుతాయని ప్రయాణికులు గమనించి ఆర్టీసీ సిబ్బందికి సహకరించగలరని, బస్ డ్రైవర్లు ట్రాఫిక్ సిగ్నల్స్ ఖచ్చితంగా పాటించాలని కల్వకుర్తి డిపో మేనేజర్ శ్రీమతి సుభాషిణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబులు బాలు నాయక్, ఎండీ. నజీర్, మరియు ఆర్టీసీ ఆఫిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో 43వ అతి పెద్ద క్లబ్ గా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్

**కల్వకుర్తి, ఫిబ్రవరి 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి నియోజకవర్గం లో పలు అభివృద్ధి, సామాజిక సేవలు చేస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ కు ప్రపంచంలో 43వ అతి పెద్ద క్లబ్ గా నిలవడం, భారతదేశంలో 31వ అతి పెద్ద క్లబ్ గా, మరియు తెలంగాణలో అతి పెద్ద క్లబ్ గా గుర్తింపు పొందడం లయన్స్ క్లబ్ సభ్యులకు గర్వకారణం.
ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ మరియు మాజీ గవర్నర్ జి. చెన్నకిషన్ రెడ్డి, ఏరియా లీడర్ సందడి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, “లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలు, ఉచిత కంటి వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా సమాజానికి గొప్ప సేవలు అందిస్తున్నాయి. ఈ నెల ఫిబ్రవరి 15న నాగర్ కర్నూల్ జిల్లా గగల్పల్లి తేజ కన్వెన్షన్ హాల్లో సాయంత్రం 3 గంటలకు లయన్స్ క్లబ్ రీజియన్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు” అని తెలిపారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ డాక్టర్ తెప్ప శ్రీను, జోన్ చైర్మన్ సంపత్ జనార్ధన్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుల లక్ష్మారెడ్డి తో కలిసి రీజియన్ కాన్ఫరెన్స్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ



క్లబ్ పరిధిలో 11 క్లబ్ లు పనిచేస్తున్నాయని, రీజియన్ కాన్ఫరెన్స్ కు ఆయా క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు సభ్యులు తప్పక హాజరుకావాలని వారు పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ 320 ఏ జిల్లాలో 31 జనవరి 2025 నాటికి 230 మంది సభ్యులతో రాష్ట్ర, దేశ, ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందినట్లు క్లబ్ అధ్యక్ష్యులు లయన్ పసుల లక్ష్మా రెడ్డి అన్నారు. ఈ గుర్తింపు లభించడానికి అధ్యక్షులతో పాటు కార్యవర్గం అంతా కష్టపడి పనిచేసిందని తెలిపారు. తులాబోర్డ్ ప్రాజెక్ట్‌లు, యం రాం రెడ్డి నేత్రచికిత్సాలయం, కడ్తాల్ నేత్ర చికిత్సాలయం మరియు లయన్స్ డయగ్నోస్టిక్ సెంటర్ సేవలను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఈ గుర్తింపు లభించినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ డా. వి. దామోదర్ రెడ్డి, డా. కృష్ణ, డా. మురళీధర్ పోల, డా. రమ్య సౌజన్య, డా. హరిష్ రెడ్డి, డా. మహేంద్ర కుమార్ రెడ్డి, క్లబ్ అధ్యక్షులు పశువుల లక్ష్మారెడ్డి, కార్యదర్శి దోనాదుల మహేష్, కోశాధికారి గుజ్జరి నరసింహ, జిల్లా చైర్మన్ అంజయ్య, ఎం. చంద్రశేఖర్, కసిరెడ్డి రాంరెడ్డి, జూలూరు రమేష్, బావండ్ల వెంకటేశ్, వెంకటస్వామి లయన్ కండె ఓంకారం, జె. నరేందర్ రెడ్డి, లయన్ పి. వెంకట్ రెడ్డి, లయన్ సంపత్ కుమార్, లయన్ దోమ మోహన్ రెడ్డి, లయన్ జూలూరి లింగయ్య, లయన్ పి. నర్సింహ్మా రెడ్డి, లయన్ సురెందర్ రెడ్డి, క్లబ్ పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**– టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్**

**కడ్తాల్, ఫిబ్రవరి 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, “తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఎన్నో ప్రతిపాదనలు ఇచ్చినా, కేంద్ర బడ్జెట్లో నిధులు దక్కలేదు. పలు ప్రాజెక్టులు, పథకాలకు నిధులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోడీకి వినతిపత్రం ఇచ్చినప్పటికీ, బడ్జెట్లో కేంద్రం తెలంగాణకు మొండి చేయి చూపించింది” అని అన్నారు. “కేటాయింపులపై రాష్ట్ర ఆర్థిక శాఖ సైతం కేంద్రానికి విడిగా వివరాలు పంపించినా, ప్రధాన ప్రాజెక్టులకు నిధులు పెద్దగా రాలేదు. గత మూడేళ్లుగా కేంద్రం నుంచి గ్రాండ్ల పద్ధతి కింద పూర్తిస్థాయిలో నిధులు రావడం లేదు. నిధుల కేటాయింపులో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుంది” అని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. “ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే పెద్దపీట వేసి, దేశ ప్రజల సమానత్వాన్ని మరిచిన కేంద్ర ప్రభుత్వం. దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో, ఉద్యోగాల కల్పన విషయంలో బడ్జెట్లో ప్రతిపాదనలు ఏవీ కనిపించలేదు. ఉపాధి కల్పన పరిశ్రమల



ఏర్పాటు పై దృష్టి సారించలేదు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల మాట ఇక మూలన పడ్డట్టే” అని అన్నారు. ‘దేశవ్యాప్తంగా రైతన్నలు కనీస మద్దతు ధర కోసం కొంతకాలంగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ, రైతులకు కనీస మద్దతు ధరపై ఊసే లేదు. అంతా కార్పొరేట్ల అనుకూల బడ్జెట్ మాత్రమే. మరీ ముఖ్యంగా తెలంగాణకు ప్రత్యేకంగా ఎక్కడా బడ్జెట్ కేటాయింపులు లేవు. 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ, తెలంగాణ అభివృద్ధిపై పైసా అదనంగా తీసుకురాకపోవడం దురదృష్టకరం” అని అన్నారు. విభజన హామీలు ఊసేలేదు, సుదిని జైపాల్ రెడ్డి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వకపోవడం బాధాకరం. కొత్త ఎయిర్పోర్ట్ ల ఊసేలేదు, బయ్యారం స్టీల్ ప్లాంట్ గాలికి వదిలేశారు, ఐటీఐఆర్ మీద నోరు మెదపలేదు, మైనింగ్ యూనివర్సిటీ దక్కలేదు, మెట్రో విస్తరణ, ఫోర్త్ సిటీ ఫ్యూచర్ సిటీ నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ తదితర ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు కేంద్రం తన బడ్జెట్లో కనీస సహాయాన్ని ప్రకటించకపోవడం దురదృష్టకరం” అని అన్నారు. ‘ఈరోజు ప్రకటించిన 50.65 లక్షల కోట్ల బడ్జెట్లో తెలంగాణ వాటా ఎంత? రాష్ట్ర బీజేపీ ఎంపీలు ప్రజలకు ఏం సమాధానం చెబుతారు? తన ప్రభుత్వం కూలిపోకుండా కాపాడుకునేందుకు మిత్రులను మచ్చిక చేసుకునేందుకే బీహార్, ఏపీ లాంటి రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటిస్తున్నారు. అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందినట్లు అనేది మోడీ ప్రభుత్వం గుర్తు ఎరుగకపోవడం బాధాకరం” అని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డీకే అరుణ




**ఢిల్లీ, ఫిబ్రవరి 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేతలు చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఈ క్రమంలో, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు మరియు మహబూబ్ నగర్ లోక్సభ సభ్యురాలు డీకే అరుణా జనక్పూరి అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి అశీష్ సూద్ గారికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. 2024 జూన్ నుండి లోక్సభలో సభ్యురాలుగా పనిచేస్తున్న అరుణా, పార్టీ జాతీయ రాజకీయాలలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. అదేవిధంగా, భిజ్వాసన్ అసెంబ్లీ నియోజకవర్గంలోని రంగరిలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ బీజేపీ అభ్యర్థి కైలాష్ గెహ్లాట్ కి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు మరియు స్థానికులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా, బూర మాట్లాడుతూ, “గత పదేళ్లలో ఢిల్లీ అభివృద్ధి కుంటుపడింది. ఆప్ ప్రభుత్వం అవినీతి మరియు కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలు తెలుసుకున్నారు. సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలు ఈ నిజాలను ప్రజల ముందు ఉంచాలి” అని అన్నారు. బీజేపీ నాయకుల ఈ ప్రచార ప్రయత్నాలు ఢిల్లీలో పార్టీ విజయాన్ని సాధించడానికి కృషి చేస్తున్నాయి. ప్రజల మద్దతును పొందేందుకు నాయకులు వివిధ నియోజకవర్గాలలో సభలు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు బీజేపీకి అనుకూలంగా వస్తాయని పార్టీ శ్రేణులు ఆశిస్తున్నారు.

## ఆప్తులను కోల్పోయిన కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ యువనేత మురళీకృష్ణ యాదవ్



**కొందుర్గ్, ఫిబ్రవరి 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: కొందుర్గ్ మండలం ఉత్తరాసపల్లి, ముట్పూర్ గ్రామాల్లో ఇటీవల తమ ఆప్తులను కోల్పోయిన కుటుంబాలని స్థానిక బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి యువనాయకులు వై. మురళీకృష్ణ యాదవ్ గారు పరమర్శించారు, వారి కుటుంబాలకి అండగా ఉంటామని భరోసానిచ్చారు. వారి వెంట మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు గోపాల్ రావు, రాజరమేశ్వర్ రెడ్డి, బంధులాల్, గోపాల్, రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు నరసింహా రెడ్డి, ఖలీల్, రామచంద్రయ్య, ఆంజనేయులు, నాయకులు రెడ్డి నర్సింలు, వెంకట్ రెడ్డి, ఆలీమ్, బుయ్యని యాదయ్య, శ్రీకాంత్ గౌడ్, వేణు, మహేందర్ గౌడ్, గణేష్, రాములు, రామచంద్రయ్య, యాదయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ




**దేవరకొండ, ఫిబ్రవరి 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో 2025 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్, అధ్యక్షులు ఎన్వీటీ, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, ముత్యాల సర్వయ్య, పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, మరియు ఇతర సభ్యులు హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, "క్రీడాకారులకు, కళాకారులకు ఎప్పుడు అండగా ఉంటాను. అవుట్డోర్ స్టేడియం అందుబాటులోకి వచ్చే విధంగా చేస్తాను. ఇండోర్ స్టేడియం పనులు అతి త్వరలోనే ప్రారంభం అవుతాయి" అని అన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ చేస్తున్న సామాజిక సేవలు, క్రీడాకారులకు, కళాకారులకు అండగా ఉంటున్న సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమామహేష్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, వైయస్ కరుణాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు యూనిస్, తాళ్ల సురేష్, సన్నీ, ముత్యాల రవి, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి భాస్కర్, మెటిల్డ స్కూల్ కరస్పాండెంట్ రమేష్, ఎర్ర కృష్ణ, వంగూరు వెంకటేశ్వర్లు, వలమల్ల ఆంజనేయులు, సతీష్ గౌడ్, చందు నాయక్, సందీప్, కిన్నెర హరికృష్ణ, హెూటల్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు, శేఖర్, గుంజ వాసు, అజయ్ చంద్ర, డాన్స్ మాస్టర్ జగన్, కరాట మాస్టర్ శ్రీను, రవి, గిరి, రాజ్ కుమార్, క్రీడాకారులు, కళాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పలబట్ల పాండురంగం వెంకటమనీ ఔదార్యం.

-కట్ట మైసమ్మ దేవాలయం లో అన్న ప్రసాద వితరణకు భారీ విరాళం
-కృతజ్ఞతలు తెలిపిన దేవాలయ కమిటీ అధ్యక్షులు నల్లమోని శ్రీధర్



**షాద్ నగర్, ఫిబ్రవరి 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్ నగర్ పట్టణంలోని 22, 23 వార్డులలో వెలసిన కట్ట మైసమ్మ దేవాలయంలో దేవాలయ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు. ఈ మహాత్కార్యానికి తమ వంతు సాయంగా లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు పాలబట్ల పాండురంగం, పాలబట్ల శివ (వెంకటరమణ జూవెలర్స్ ).. గతంలో రెండు లక్షలు అందజేయగా, నేడు లక్ష రూపాయలు మరోసారి అదనంగా ఇచ్చి తమ గొప్ప మనసును చాటుకున్నారు. పాలబట్ల పాండురంగంకి, పాలబట్ల శివ కి దేవాలయ కమిటీ అధ్యక్షులు నల్లమోని శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. ?

## తుల్జాభవాని దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన నేనావత్ కిషన్ నాయక్



**దేవరకొండ, ఫిబ్రవరి 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేవరకొండ మండలంలోని జర్పుల తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న తుల్జాభవాని దేవాలయానికి ఒక లక్ష పది వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ, "తుల్జాభవాని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి" అని అన్నారు.

## 140 కోట్ల మంది కోరిక తీర్చే బడ్జెట్

**– పద్మ అనిల్ ముదిరాజ్**



**తలకొండపల్లి,ఫిబ్రవరి 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కేంద్రం ప్రభుత్వం 2025-26 బడ్జెట్‌లో ఆమోదించిన పన్ను మినహాయింపులు మధ్యతరగతి ప్రజలకు అనుకూలంగా ఉన్నాయని బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ అన్నారు. పన్ను మినహాయింపు పరిమితిని రూ. 12 లక్షల వరకు పెంచడాన్ని గొప్ప శుభ పరిణామంగా అభివర్ణించారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ దార్శనికతను ఈ బడ్జెట్ ప్రతిబింబిస్తుంది. పేదలకు, మహిళలకు, రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ప్రభుత్వం వారి సంక్షేమానికి నడుస్తోంది. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు" అని పద్మ అనిల్ ముదిరాజ్ అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా మధ్యతరగతి ప్రజలకు, రైతులకు, మరియు మహిళలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరుతుందని పద్మ అనిల్ ముదిరాజ్ తెలిపారు.

# షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కేంద్ర బృందం



**షాద్ నగర్, ఫిబ్రవరి 1 (నీలగిరి**
నేడు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కమ్యూనిటీ హాస్పిటల్ ను కేంద్ర బృంద సభ్యులు డాక్టర్ కవిత మరియు డాక్టర్ శక్తి మాల్విక, షాద్ నగర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో సందర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ వైద్య ఆరోగ్య మిషన్ (జాతీయ ఆరోగ్య మిషన్ – జేఏఎం) కింద నడుస్తున్న వైద్య ఆరోగ్య కార్యక్రమాలు ఎలా నడుస్తున్నాయో తనిఖీ చేసేందుకు ఈ బృందం రానే వచ్చినది. కేంద్ర వైద్య ఆరోగ్య కార్యక్రమం జాతీయ క్షయ నిర్మూలన, జాతీయ లెప్రసీ నిర్మూలన, జాతీయ వ్యాధి నిరోధక టీకాల, జాతీయ కుటుంబ నియంత్రణ, జాతీయ బోధకాల నివారణ, జాతీయ మలేరియా నివారణ కార్యక్రమాల గురించి ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ మాధవి మరియు ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి, రికార్డులను పరిశీలించారు. హెల్త్ మానేజ్మెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సిస్టమ్ (ఆరోగ్య నిర్వహణ మౌలిక సదుపాయాలు – ఆనిమౌస) ను వెరిఫై చేశారు. ఆసుపత్రిలోని థియేటర్, వార్డులు, ఫార్మసీ, ల్యాబ్, ఓ.పీ సేవలు, డయాలసిస్ సెంటర్ ను పరిశీలించారు. కేంద్ర బృందం అడిగిన ప్రశ్నలకు హాస్పిటల్ సిబ్బంది సమాధానం ఇచ్చి, చెక్ లిస్ట్ ఫిల్ చేసి పూర్తి సమాచారం నివేదికను అందించారు. తెలంగాణ రాష్ట్రానికి దక్కాల్సిన జేఏఎం నిధులు సకాలంలో విడుదల అయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామని కేంద్ర బృంద సభ్యులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో షాద్ నగర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా ప్రోగ్రాం అధికారి జేఏఎం అక్రమ, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, డాక్టర్ మాధవి, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ అరవింద్, డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ సుప్రజ, డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ హర్షిత, డాక్టర్ పుష్పాంజలి, ఫార్మసిస్ట్ సునీత, నర్సింగ్ సూపరింటెండెంట్ హేమలత, భారతి, విజయలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ నందకిషోర్, స్టాఫ్ నర్సులు వినీత, అన్వర్, శ్రీశైలం, రవి కుమార్, శేఖర్ శానిటైజర్ సూపర్వైజర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్ పై కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి విమర్శలు



**కల్వకుర్తి, ఫిబ్రవరి 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: కల్వకుర్తి పట్టణ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ, "కేసీఆర్ ఫామ్ హౌస్ నుండి బయటకు వస్తే ఎట్లా ఉంటుందో మేము చూస్తాం. ఇంకా మిమ్మల్ని భరించడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరు" అని అన్నారు. "9 సంవత్సరాలు రాష్ట్రాన్ని దోచుకొని ఫామ్ హౌస్ లో ఉండి, ఇప్పుడు బయటకు వస్తా అంటున్నారు. పార్టీని కార్యకర్తలను కాపాడుకునే ప్రయత్నంలో బిజెపి ప్రభుత్వాన్ని కేసీఆర్ బతిమిలాడుతున్నారు. మీరు దుర్వినియోగం చేసిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం పడుతుంది" అని అన్నారు. ఏడాది పాటు కనిపించని కేసీఆర్ ఏ ముఖం పెట్టుకొని బయటికి వస్తారు? బిజెపి ఆటలో మీరు ఎట్లా కీలుబొమ్మగా మారారో అంతా తెలుసు. భారతీయ జనతా పార్టీ ముసుగులో బి ఆర్ ఎస్ తెలంగాణ సెంటిమెంటుతో వస్తే ప్రజలు ఎట్లా స్వీకరిస్తారో చూద్దాం. బిఎస్ పార్టీ పేరు పెట్టుకుని తెలంగాణ ఇంకా మీకు రాజకీయ భవిష్యత్తు ఉంటుంది అనుకోవడం మీ మూర?త్వం" అని కాయితి విజయకుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. "9 సంవత్సరాల పరిపాలించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఏనాడు బడుగు బలహీన వర్గాల గురించి ఊసే ఎత్తలేదు. ఇప్పుడు నేను అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తా అంటున్నారు. ప్రభుత్వం అధికారంలో ఉన్న వ్యక్తి అభివృద్ధి చేస్తానని చెప్పడం సిగ్గుచేటు. రాళ్ళకు రప్పలకు రోడ్లకు రైతుబంధు ఇచ్చిన ఘనత కేసీఆర్ ది మరియు ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసిన ఘనత కూడా కేసీఆర్ ది" అని కాయితి విజయకుమార్ రెడ్డి ఆరోపించారు.

# మహబూబ్ నగర్ పట్టణంలో బోయపల్లి మాలలమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం వినతి

**మహబూబ్ నగర్, ఫిబ్రవరి 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహబూబ్ నగర్ పట్టణంలోని 16వ వార్డు బోయపల్లి మాలల కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని జాతీయ మాలమానాలు రాష్ట్ర కోఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి ఆధ్వర్యంలో బోయపల్లి మాల మహానాడు నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, మాజీ వార్డ్ మెంబర్ కారంగి చంద్రశేఖర్, వార్డు అధ్యక్షులు గాజ వెంకట్ రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి మహేందర్, బెండ మున్నయ్య, గాజ చిన్నయ్య, బ్యాగరి విష్ణు, కాడం రాములు, ఎంజివైఎస్ మాజీ అధ్యక్షులు పత్తి అంజి, పత్తి శివకుమార్, ఎంజివైఎస్ అధ్యక్షులు గాజ హరీష్, పత్తి శ్రావణ్ కుమార్, ధర్పల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# దేశ ప్రజల దిశా మార్చిన బడ్జెట్!!

**-రైతులు సామాన్య ప్రజలకు ఊరట!!**
**-కేంద్ర బడ్జెట్ అద్భుతం**
**-వనపర్తి బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము**



**వనపర్తి, ఫిబ్రవరి 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
2025- - 26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ దేశ ప్రజల దిశ మార్చే విధంగా ఉందని ఈ బడ్జెట్ పేద మధ్యతరగతి సామాన్య ప్రజలకు ముఖ్యంగా రైతులకు మేలు చేస్తుందని బిజెపి వనపర్తి పట్టణ మాజీ అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ శనివారం పార్లమెంట్ బడ్జెట్ సమావేశంలో ఎనిమిదవ సారి బడ్జెట్ ప్రవేశపెట్టడం అభినందనీయమని అన్నారు, ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు గూడ్ న్యూస్ చెప్పిందని ఈ బడ్జెట్లో కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు
వృద్ధులకు వడ్డీపై టీడీఎస్ లో సడలింపు 36 ఔషధాలపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ రద్దు బీమా రంగంలో ఎఫ్ డీఐ 100% వరకు పెంచడం వచ్చే వారం ఇన్కమ్ ట్యాక్స్ బిల్లు ప్రవేశపెట్టడం గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా సౌకర్యం కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచడం. జరిగిందని ఆయన తెలిపారు, కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రైతులకు గతంలో ఉన్న మూడు లక్షల పరిమితిని ఏకంగా ఐదు లక్షల పెంచడం రైతుల పట్ల బిజెపి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి నిరూపించడం జరిగిందని ఆయన అన్నారు, అంతేకాక మధ్యతరగతి ప్రజలకు కేంద్రం నిజమైన తీపి కబురు చెప్పిందని 12 లక్షల వరకు తను మినహాయించి నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయం అని అన్నారు, అంతే కాక దేశంలోని ప్రతి జిల్లా కేంద్రాలలో గల ప్రభుత్వ ఆసుపత్రులలో క్యాన్సర్ సెంటర్స్ ను ఏర్పాటు చేసేందుకు ఈ బడ్జెట్ లో నిర్ణయం తీసుకోవడం కూడా పేద ప్రజలకు వైద్య పరంగా ఎంతో మేలు చేస్తుందని ఆయన అన్నారు, విద్య ,వైద్యం వ్యవసాయ రంగం ,పైన సుష్మ చిన్న తరహా పరిశ్రమలకు 10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులను అందించడం ఎస్సీ ఎస్టీ మహిళలకు ఔత్సాహిక పారిశ్రామిక వేతల కింద రెండు కోట్ల రుణాలు మంజూరు చేస్తూ ఈ బడ్జెట్లో గొప్ప నిర్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు, అంతే కదా తపాలా శాఖ అంగన్వాడి కేంద్రాలకు కొత్త హంగులు ప్రభుత్వ పెట్టుబడుల పెంపకం ఎమ్ ఎస్ ఎం ఈ లకు 20 లక్షల కోట్ల రుణాలను ఇవ్వడం తో పాటు రైతులకు వడ్డీ రైతు కింద ఐదు లక్షల విలువ చేసే క్రెడిట్ కార్డులు అందజేయడం మొత్తం 27 కీలక రంగాలకు కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో అధిక ప్రాధాన్యత కల్పించడం మామూలు విషయం కాదని అన్నారు ఎన్నో అంచనాలు మరెన్నో ఆశల నడుమ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఈ సందర్భంగా మున్నూరు రవీందర్ ఆనందాన్ని వ్యక్త చేశారు, మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట కల్పించే విధంగా ఈ బడ్జెట్ రూపు దిద్ది ప్రజల ముందు ఉంచడం దేశ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అద్భుతమైన ఈ బడ్జెట్ ను జీర్ణించుకోలేని టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అసహనం వ్యక్తం చేయడం బాధాకరమని అన్నారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్లో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ రాజకీయ లబ్ధి కోసం అప్పుడు ప్రచారం చేయడం మంచిది కాదని ఆయన అన్నారు, తెలంగాణ రాష్ట్రం ఆరు గ్యారెంటీలను చెప్పి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ఈరోజు ప్రభుత్వాన్ని డిసాల్ చేస్తేఒక్క ఎమ్మెల్యే కూడా గెలవలేరని బచ్చు రాము ఎద్దేవా చేసినాడు ప్రతి ఒక్కరు సహకరించాలని అభినందనలు తెలుపాలని ఆయన సూచించారు,

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.
**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.
చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# బడ్జెట్ 2025: రూ. 12 లక్షల వరకూ ఆదాయపు పన్ను మినహాయింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మధ్య తరగతి ప్రజలకు పెద్ద గిఫ్ట్ ఇచ్చింది. 2025-26 బడ్జెట్‌లో పన్నెండు లక్షల రూపాయల వరకూ ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ మినహాయింపు కొత్త ఆదాయపు పన్ను విధానాన్ని ఎంచుకునేవారికి వర్తిస్తుంది. ఇప్పటి వరకు ఏడున్నర లక్షల వరకు ఉన్న మినహాయింపు, ఇప్పుడు పన్నెండు లక్షల వరకూ చేయడంతో, మధ్య తరగతి ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వం ప్రకారం, నెలకు రూ. లక్ష సంపాదన ఉన్నవారు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఇప్పటివరకు ఏడాదికి ఏడెనిమిది లక్షల రూపాయల ఆదాయం ఉన్నవారు, నెలకు మూడు నుంచి నాలుగు వేలు పన్ను చెల్లించాల్సి ఉండేది. పాత ఆదాయపు పన్ను విధానం



కొనసాగుతుందని ప్రభుత్వం ప్రకటించింది, కానీ ఇందులో కూడా కొన్ని సడలింపులు ఇచ్చారు.
పాత విధానంలో, నాలుగు లక్షల రూపాయల వరకు సంపాదన సున్నా పన్ను, ఎనిమిది లక్షల వరకు ఐదు శాతం, పన్నెండు లక్షల వరకు పది శాతం పన్ను ఉంటుందని ప్రకటించారు. పదహారు లక్షల రూపాయల వరకు పదిహేను శాతం, ఇరవై లక్షల రూపాయల వరకు ఇరవై ఐదు శాతం పన్ను ఉంటుందని, పాతిక లక్షలు దాటిన ఆదాయంపై ముప్పై శాతం పన్ను ఉంటుందని తెలిపారు. కొత్త విధానంలో ఎలాంటి సేవింగ్స్ చేయకుండానే పన్నెండు లక్షల వరకు మినహాయింపు ఉంటుందని, ఆ తర్వాత శ్లాబుల ప్రకారం పన్ను పడుతుందని వెల్లడించారు. కొత్త పన్ను విధానంతో అందరినీ ఆకర్షించే విధంగా ఈ భారీ మినహాయింపు ప్రకటించినట్లు ప్రభుత్వం పేర్కొంది. మొత్తం మీద, ఈ బడ్జెట్ మధ్య తరగతి ప్రజలకు పెద్ద మేలు చేసే విధంగా ఉందని అభిప్రాయపడుతున్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**ఆమనగల్లు, ఫిబ్రవరి 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
క్రమశిక్షణతో చదివితే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని అరబిందో హైస్కూల్ కరస్పాండెంట్ సుధీర్ రెడ్డి అన్నారు. శనివారము ఆమనగల్లు పట్టణ కేంద్రంలో అరబిందో ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఈ కార్యక్రమంలో ఒక రోజు కలెక్టర్లుగా హరిణి, కావేరి, అదనపు కలెక్టర్లుగా సాయి కౌశిక్, సురేందర్, సంయుక్త కలెక్టర్లుగా శ్రీనిధి, లోకేష్, డీఈఓగా సాదియా, ఉప డీఈఓగా నీతూ, పాఠశాల ప్రిన్సిపాల్ గా అఫియా, మనీచరణ్, వైస్ ప్రిన్సిపాల్ గా శ్రీవర్ష, ఆర్డీవో వైష్ణవి, ఎంఈఓ రస్మిత, ఎమ్మార్వో సమిత సింగ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఒక రోజు ఉన్నత అధికారులుగా వ్యవహరించిన విద్యార్థులు తమ వస్త్రధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు పలు సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం భాస్కర్, నరేష్, నజీర్, సునీత, రాధా, హైమావతి, స్వప్న, సౌమ్య, సౌజన్య, భార్గవి, శారదా, లక్ష్మి ప్రియాంక, లక్ష్మి ప్రియా, సంధ్య, యామిని, లావణ్య, శ్రీను, కృష్ణ, సింధు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా కమిషన్ కు ఎర్రోళ్ల రాఘవేందర్ వినతి



**హైదరాబాద్, ఫిబ్రవరి 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఈ రోజు రాష్ట రాజధాని హైదరాబాదు లో విద్యా కమిషన్ కార్యాలయంలో విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వరయ్య మరియు చారగొండ వెంకటేష్ ను తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిలో, కడ్తాల్ మండలములో 2019 సంవత్సరానికి సంబంధించిన బీసీ వెల్ఫేర్ గురుకుల మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాల భవనం లేక ఇబ్రహీంపట్నం నియోజక వర్గం యాచారంలో ఏర్పాటు చేసి, అక్కడే కొన్ని సంవత్సరాలుగా నడుపబడుతోంది. అయితే ఆ పాఠశాలని కడ్తాల్ మండలంలో ప్రారంభించాలని, తద్వారా కడ్తాల్ మండలానికి చెందిన బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్య అందించడం, తల్లిదండ్రులకు రవాణా ఖర్చులు మరియు ఇబ్బందులు తగ్గుతాయని, కడ్తాల్ పట్టణం అభివృద్ధి పథంలో ఉంటుందని వివరించారు. విద్యా కమిషన్ సభ్యులు సానుకూలంగా స్పందించి, త్వరలో పాఠశాలను కడ్తాల్ లో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ మహాసభ వ్యవస్థాపకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, భద్రమోని నరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న రోబో ఎక్స్పో ప్రదర్శన



**షాద్ నగర్, ఫిబ్రవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మేధా హై స్కూల్ లో ఏర్పాటుచేసిన రోబో ఎక్స్పో సాంకేతిక వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ ప్రదర్శనలో విద్యార్థిని, విద్యార్థులు తయారుచేసిన 30 ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థుల తల్లిదండ్రులు, పరిసర గ్రామాల ప్రజలు, వివిధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు. పాఠశాల ఆవరణ అంతా పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. సృజనాత్మకతకు ప్రతిరూపం.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి మనోహర్ పాల్గొన్నారు. విద్యార్థుల ప్రయోగ ప్రదర్శనలను ఎంతో ఆసక్తిగా తిలకించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, మేధాశక్తికి ప్రతిరూపమే ఇటువంటి ప్రదర్శనలని అన్నారు. ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, సుజాత, ప్రిన్సిపాల్ రమణ రెడ్డి ,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ శ్రీదేవి, రోబోటిక్స్ ట్రైనర్స్, ఉపాధ్యాయ బృందం ,విద్యార్థులు పాల్గొన్నారు

# షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ గా సునీత బాధ్యతలు




**షాద్ నగర్, ఫిబ్రవరి 1(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ గా సునీత బాధ్యతలు స్వీకరించారు. శనివారం ఇక్కడ పనిచేసిన కమిషనర్ చీమ వెంకన్న రాష్ట్ర సచివాలయానికి బదిలీ అయ్యారు. బదిలీ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది కమిషనర్ చీమ వెంకన్నను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా కమిషనర్ సునీతకు చీమ వెంకన్న చార్జ్ అప్పగించారు..

## కల్వకుర్తి 7వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**కల్వకుర్తి, ఫిబ్రవరి 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్**

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో 7వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైనవి. మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో 7వ వార్డులో సీసీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. 7వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు, కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు ఇంకా జరుగుతాయని ప్రజలకు తెలియజేశారు.

## కల్వకుర్తి బస్టాండ్ లో నీటి శుద్ధి కేంద్రం పరిశీలించిన సుంకిరెడ్డి



**కల్వకుర్తి, ఫిబ్రవరి 1 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి పట్టణ పరిధిలో ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు కల్వకుర్తి బస్టాండ్ ను సందర్శించిన ఐక్యత పౌండేషన్ చైర్మన్ టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, బస్టాండ్ ఆవరణలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. నిర్వాణ లోపం మరియు అపరిశుభ్రత గమనించి, సరియైన నిర్వహణతో పాటు పరిశుభ్రంగా ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా త్రాగునీరు అందించవలసిన బాధ్యతను సిబ్బందికి సూచించారు. అలాగే, బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు తెలియజేసిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

## చెరుకు మణికంఠను సన్మానించిన వెంకటయ్య గౌడ్



**వెల్దండ, ఫిబ్రవరి 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఇటీవల తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన చెరుకు మణికంఠను వెల్దండ మండల కేంద్రంలో పలువురు నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్దండ సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, ఎండి రషీద్, అరుణ్ కుమార్ నాయక్, భాస్కర్, ముత్యం యాదవ్, లోకేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ పాస్ నీ పరిశీలించిన ఎమ్మెల్యే

**మహబూబాబాద్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**

పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్ కి సమీపంలో ఉన్న అండర్ బ్రిడ్జినీ రైల్వే ట్రాక్ మూడవ లైన్ కోసం దీనిని పూర్తిగా మూసివేశారు. దీంతో స్థానికుల ఇబ్బందులు రెట్టింపయ్యాయి.ఫలితంగా ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటుచేసి ప్రజల కష్టాలు తీర్చడమే లక్ష్యంగా ఎమ్మెల్యే దీనికి ప్రత్యామ్నాయంగా మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని సిగ్నల్ కాలనీ లో ఉన్న రైల్వే అండర్ పాస్ నీ పరిశీలించి దీని ద్వారా కార్లు,బైకులు, రాకపోకలకు ఇబ్బందులు కాకుండా ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ ప్రత్యేక చొరవతో అండర్ పాస్ కింద నుంచి రాకపోకలు కొనసాగే విధంగా తాత్కాలికంగా మార్గాన్ని ప్రారంభించారు... ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ పీరయ్య, దండం వెంకన్న, అజయ్ సారధి, శాంతన్ రామరాజు,పద్మం ప్రవీణ్, కత్తుల రేణుక. సురేష్ నాయక్. జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ వార్డు కౌన్సిలర్లు, యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

### – కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

**రంగారెడ్డి, ఫిబ్రవరి 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**


మార్చి 5వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 5వ తేదీ నుండి ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, డివిజన్ స్థాయిలో సంబంధిత అధికారులతో వాట్సప్ గ్రూప్ చేయాలని సూచించారు. ఆర్డీఓ కార్యాలయాలలో ఎగ్జామ్ సెల్ ను ఏర్పాటు చేయాలని, పరీక్ష విధులు నిర్వహించే ప్రతి అధికారి



బాధ్యతగా పని చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా నిర్వహించాలన్నారు. కలెక్టర్ తెలిపారు, “జిల్లాలో 185 పరీక్షా కేంద్రాల ద్వారా 77,863 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 69,348 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారు. 31 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయి.” పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేయాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేయాలని వైద్య అధికారులు ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన మంచినీరు, ఫ్యాన్లు, టాయిలెట్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, చేవెళ్ళ ఆర్డీఓ చంద్రకళ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు, రాచకొండ, సైబరాబాద్ పోలీస్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, మెడికల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంపీవీ వైరస్ గురించి వివరించిన డాక్టర్ వాస సింధూజా





**హైదరాబాద్, ఫిబ్రవరి 1 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

హెచ్ఎంపీవీ (హ్యూమన్ మెటాప్న్యుమోవైరస్) అనేది 200-400 ఏళ్ల క్రితం పక్షుల నుండి పుట్టినట్టు తెలుస్తోంది. 2001లో ఈ వైరస్‌ను మనుషుల్లో గుర్తించారు,” అని డాక్టర్ వాస సింధూజా పేర్కొన్నారు. హెచ్ఎంపీవీ అనేది శ్వాసకోశ వ్యాధులు కలిగించే ఒక రకమైన వైరస్. “ఇది ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు మరియు బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్న వ్యక్తులను వేగంగా ప్రభావితం చేస్తుంది. హెచ్ఎంపీవీ సోకినవారిలో జ్వరం, దగ్గు, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటాయి. ఇన్ఫెక్షన్ పెరిగినప్పుడు, బ్రాంకైటిస్ లేదా న్యూమోనియాకు కూడా కారణం కావచ్చు. ఈ వైరస్ ఇంక్యుబేషన్ పిరియడ్ సాధారణంగా మూడు నుండి ఆరు రోజులు ఉంటుంది,” అని డాక్టర్ సింధూజా వివరించారు. వైరస్ వ్యాప్తి గురించి వివరించి, “దగ్గు, ముక్కు కారడం వంటి సమయాల్లో విడుదలయ్యే లాలాజల కణాల ద్వారా హెచ్ఎంపీవీ వ్యాపిస్తుంది. షేక్ హ్యాండ్, కౌగలింత, ఒకరినొకరు తాకడం ద్వారా కూడా వ్యాపిస్తుంది. దగ్గు లేదా ముక్కు కారడం వల్ల ఏదైనా ఉపరితలంపై లాలాజల కణాలు పడినప్పుడు, వాటిని తాకిన చేతులతో ముఖం, ముక్కు, కన్ను, నోటిని ముట్టుకుంటే ఈ వైరస్ సోకుతుంది,” అన్నారు. ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, “సబ్బుతో 20 సెకండ్ల పాటు తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలి. శుభ్రం చేసుకోని చేతులతో ముఖాన్ని తాకకుండా చూసుకోవాలి. వైరస్ బారినపడిన వ్యక్తులకు దూరంగా ఉండాలి. తరచూ తాకాల్సి వచ్చే పరిసరాలను శుభ్రం చేసుకోవాలి. వైరస్ బారినపడినవారు దగ్గు, తుమ్ము వచ్చేప్పుడు నోరు, ముక్కును కవర్ చేసుకోవాలి. ఆ తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలి. లక్షణాలు ఉన్నపుడు ఇంట్లో రెస్ట్ తీసుకోవడం మంచిదని” డాక్టర్ వాస సింధూజా సూచించారు. ‘హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలను వెంటనే గుర్తించకపోతే ప్రమాదకరంగా మారే అవకాశముందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, బలహీనత వంటి లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్య సలహా తీసుకోవాలి” అని డాక్టర్ వాస సింధూజా తెలిపారు.

## కేంద్రం విధానాలతో వ్యవసాయరంగం కుదేలు

### –మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, ఫిబ్రవరి 1(నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**

ఎరువుల సబ్సిడీ గతేడాది బడ్జెట్ లో ఫర్టిలైజర్ రివైజ్డ్ ఎస్టిమేట్ రూ.1,71,299 కోట్లు ఉంటే, ఈ ఏడాది బడ్జెట్ ఎస్టిమేట్ రూ.1,67,887 కోట్లు మాత్రమే ఉంది. ఎరువులపై 3,412 కోట్ల సబ్సిడీని తగ్గించారాని ఇది వ్యవసాయ రంగం, రైతుల మీద తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆహార సబ్సిడీ2023-24 బడ్జెట్ రూ.2,11,814 కోట్లు ఉంటే, గత బడ్జెట్ లో అతి తక్కువగా రూ.2,05,250 కోట్లకు తగ్గించారు. ఇప్పుడు దాన్ని 2,03,420 కోట్లకు తగ్గించారుఅంటే ప్రతి సంవత్సరం ఆహార సబ్సిడీని తగ్గిస్తూ పోవడమే కేంద్రం పనిగా పెట్టుకున్నదిఅని ఇది పేద ప్రజల జీవితాల మీద తీవ్ర ప్రభావం చూపుతుంది,2025 - 26 బడ్జెట్లో కేంద్రం రాజకీయ అవసరాలనే ఉపయోగించుకున్నది తప్ప దేశ సమ్మిళిత అభివృద్ధి మీద దృష్టి సారించలేదు,ఇలాంటి బడ్జెట్ తో కేంద్రం పదే పదే చెప్పే వికసిత్ భారత్ సాధ్యం అవుతుందా ?దేశమంటే మట్టి కాదోయ్ .. దేశమంటే మనుషులోయ్ అన్న నిర్మలా సీతారామన్ దేశమంటే కొన్ని రాష్ట్రాలు



మాత్రమే అన్నట్లు బడ్జెట్ ప్రవేశపెట్టడం బాధాకరం2024లో పేజీ, 2025 ఢిల్లీ, బీహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు.2026 యూపీ, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడతారా ?బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా ?ఇద్దరు కేంద్రమంత్రులు సహా 8 మంది ఎంపీలు ఉండి ఏం సాధించారు కంద్ర జీడీపీకి 5.1 శాతం కంట్రిబ్యూషన్ ఇస్తున్న తెలంగాణ మరోసారి మోసపోయిందినిధులు రాబట్టడంలో రేవంత్ సర్కార్ విఫలమైంది .. 40 వేల కోట్లు కావాలని తూతూ మంత్రం లేఖలు రాసి చేతులు దులుపుకున్నారు ఏడాదిలో 30 సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి ఏం సాధించారో తెలంగాణ ప్రజలకు చెప్పాలి 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు మొత్తం 16 మంది 8 రూపాయలు తేలేకపోయార తెలంగాణ ప్రయోజనాలు కాపాడటంలో కాంగ్రెస్, బీజేపీల వైఫల్యాన్ని ప్రజలు గమనిస్తున్నారు కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండిచై చూపడంపై ఒక ప్రకటనలో ఖండించిన మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.